www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 228 | మంగళవారం | 14- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ భోగిమంటల్లో బిల్లుల దహనం



4

# కిషన్‌రెడ్డి ఇంట సంక్రాంతి సంబురాలు

- మోదీ, చిరు సందడి
- మెగాస్టార్‌కు ప్రధాని ప్రాధాన్యం
- ఆద్యంతం చిరంజీవిని తనవెంటే తిప్పుకొన్న మోదీ
- భోగి మంటలు వెలిగించి, సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధికార నివాసంలో సంక్రాంతి సంబురాలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. కార్యక్రమంలో సినీ నటుడు చిరంజీవి పాల్గొనడం విశేషమైతే, కార్యక్రమం ఆద్యంతం ఆయనకు మోదీ ప్రాధాన్యమివ్వడం మరీ విశేషం! భోగి సందర్భంగా సోమవారం సాయంత్రం తమ నివాసానికి వచ్చిన మోదీకి చిరంజీవితో కలిసి కిషన్‌రెడ్డి దంపతులు స్వాగతం పలికారు. లోపలికి అడుగుపెట్టిన మోదీ, తొలుత చిరంజీవితో కరచాలనం చేశారు. వేడుకల్లో భాగంగా భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, వేదికపైన జ్యోతి ప్రకాశనం, సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణ.. ఇలా ప్రతిదశలోనూ చిరంజీవిని మోదీ తనవెంట తిప్పుకొన్నారు. సంబురాల్లో భాగంగా మోదీ, మంత్రోచ్చారణల మధ్య భోగి మంటలను వెలిగించారు. గంగిరెద్దులకు అరటిపండ్లు తినిపించి, నూతన వస్త్రాలు కప్పారు. అనంతరం వేదికపైకి చేరుకున్న మోదీ, జ్యోతి వెలిగించి లాంఛనంగా సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ప్రధానితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, చిరంజీవి, కిషన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వేదికపైకి చేరుకుని జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి, ప్రధానికిశ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందజేశారు. అనంతరం ప్రముఖ గాయని సునీత తన పాటలతో అలరించారు. సంక్రాంతి సంప్రదాయాలను, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా దీపికా రెడ్డి బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ

2

## తొలిరోజే కోటి మంది పుణ్యస్నానాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మహా కుంభమేళా కు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. తొలిరోజే భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తజన సందోహంతో త్రివేణి సంగమంలోని పుష్కర ఘాట్‌లన్నీ కిటకిటలా డుతున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ

2

## 18కి చేరిన హెచ్ఎంపీవీ కేసులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎంపీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య

2

## 60 శాతం మంది పాకిస్తానీయులే



తొలిఅడుగు, న్యూఢిల్లీ : గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే

2

## తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదు





2


## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు



తొలిఅడుగు, కరీంనగర్: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఓ టీవీ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి వెళ్తుండగా ఆయన్ను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్‌లో ఆదివారం

2

## ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ





తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రాకు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్ ను నియమించింది. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.


## మంత్రి పొంగులేటి మీద తిరగబడ్డ ప్రజలు



తొలిఅడుగు, ఖమ్మం : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నిరసన సెగ తగిలింది. అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎలా ఇచ్చారంటూ ఓ గిరిజన కుటుంబం మంత్రిని చుట్టుముట్టింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలోని సాక్షాత్తూ మంత్రి సొంత నియోజకవర్గమైన పాలేరులోనే చోటుచేసుకుంది. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం దుబ్బతండాలో డబుల్ బెడ్ రూం ఇళ్లను

2

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు





తొలిఅడుగు, అమరావతి : సంక్రాంతి సందర్భంగా ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొన్నేళ్లుగా వేర్వేరు వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు వెల్లడించింది. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి. ఆర్థికశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.. వివిధ వర్గాలకు 6700 విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాలను మీడియాకు వివరించారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. రూ.519 కోట్లు జీపీఎఫ్ పెండింగ్ బకాయిలు, సీపీఎస్‌కు రూ.300 కోట్లు, కింద రూ.260 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.788 కోట్లు విడుదల చేయనున్నట్టు తెలిపారు. వీటితో పాటు

2

## ఆప్ సర్కారుపై హైకోర్టు అసహనం





తొలిఅడుగు, న్యూఢిల్లీ : మద్యం విధానంపై కాగ్ నివేదక వ్యవహారంలో సక్రమంగా వ్యవహరించలేదంటూ ఆమ్ ఆద్మీ పార్టీప్రభుత్వంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసిది. అసెంబ్లీలో కాగ్ నివేదకపై చర్చించకుండా కావాలనే జాప్యం చేస్తున్నారని పేర్కొంది. ఇది పలు అనుమానాల తావిస్తోందని జస్టిస్ సచిన్

2

## పెట్టుబడంటే తెలంగాణే



తొలిఅడుగు, హైదరాబాద్ : పెట్టుబడులంటేనే తెలంగాణ అనేలా ఉండాలి. అందుకు తగ్గట్లుగా మన ప్రణాళికలను రూపొందించాలి. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని తెలంగాణ ఆకర్షిస్తోంది. విదేశీ కంపెనీలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు

2

## తొలిరోజే కోటి మంది పుణ్యస్నానాలు

మొదటిపేజీ తరువాయి సంగమానికి చేరుకుని, పుణ్య స్నానాలు ఆచరించి, మహా కుంభమేళాలో పాల్గొంటున్నారు. తొలిరోజైన సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకు దాదాపు ఒక కోటి మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజే ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు కుంభమేళాలో పాల్గొంటే మొత్తం 45 రోజుల్లో వచ్చే భక్తుల సంఖ్య అంచనాలకు మించి 45 కోట్లను దాటే అవకాశం ఉంది. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాల కోసం భక్తకోటి తరలివచ్చిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## 18కి చేరిన హెచ్ఎమ్‌పీవీ కేసులు

మొదటిపేజీ తరువాయి శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

## 60 శాతం మంది పాకిస్తానీయులే

మొదటిపేజీ తరువాయి ందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.


## మంత్రి పొంగులేటి మీద తిరగబడ్డ ప్రజలు

సోమవారం ప్రారంభించిన మంత్రి పొంగులేటి.. వాటిని లబ్ధిదారులకు అందజేశారు. అయితే, ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో అర్హుల పేర్లు తొలగించడాన్ని, అనర్హుల పేర్లు జాబితాలో వెల్లడి చడాన్ని గమనించిన ఓ గిరిజన కుటుంబం వెంటనే మంత్రి ఎదుటే నిరసనకు దిగింది. అర్హుడినైన తనకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదంటూ అదే తండాకు చెందిన బోడ సేవా, అతడి తల్లి, భార్య అక్కడే ఆందోళన చేపట్టారు. అర్హుల జాబితాలో నిన్న (ఆదివారం) తన పేరును ప్రకటించిన అధికారులు.. ఇవ్వాళ (సోమవారం) ఇళ్ల ప్రారంభోత్సవం నాటికి జాబితా నుంచి తన పేరును ఎందుకు తొలగించారంటూ ప్రశ్నించారు. వెంటనే మంత్రి పొంగులేటిని ఆ మహిళలు చుట్టుముట్టారు. సాగు భూములు ఉన్న వారికి కూడా ఈ 29 డబుల్ బెడ్ రూం ఇళ్లలో చోటు కల్పించారని ఫిర్యాదు చేశారు. కానీ సాగు భూమి, ఇల్లు కోల్పోయిన తమకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తమ అర్హతను పరిశీలించి తమకు ఇల్లు ఇవ్వాలని కోరారు. దీంతో సంబంధిత అధికారులపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులను ఎవరు ఎంపిక చేశారని అధికారులను ప్రశ్నించారు. ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని, అర్హులకే ఇళ్లు ఇవ్వాలని సూచించారు. ఈ ఇళ్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపికపై మరోసారి విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ డబుల్ బెడ్ రూం పథకంలో ఇళ్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాట ఇచ్చారు.

## ఆప్ సర్కారుపై హైకోర్టు అసహనం

దత్తా సారథ్యంలోని ఏకసభ ధర్మాసనం వ్యాఖ్యానించింది. మద్యం విధానంపై కాగ్ నివేదికను అసెంబ్లీకి సమర్పించేలా ప్రత్యేక సమావేశానికి ఆదేశించాలంటూ బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ జరిపింది. "నివేదిక విషయంలో మీ తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

# తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదు




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర విభజనపై ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారని కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నా తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదని తెలిపారు. ఏపీలోని విజయవాడలో జరిగిన సంక్రాంతి ఆత్మీయ సమ్మేళనంలో కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 2014లో కాదు.. అసలు 2009లోనే తెలంగాణ రాష్ట్రం రావాల్సి ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకం కాదనే తీర్మానాన్ని రాజశేఖరరెడ్డి హయాంలోనే కాంగ్రెస్ అధిష్ఠానం పెట్టించాలని చూసిందని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన విషయాన్ని వెల్లడించారు. తాను చీఫ్ విప్‌గాఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి పిలిచి.. 'మనం తెలంగాణ రాష్ట్రానికి అనుకూలం' అనే తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టాలని చెప్పారని తెలిపారు. ఎన్నికల ముందు మనం ఈ తీర్మానాన్ని పెడితే మనం ఓడిపోతామని వైఎస్‌తో తాను చెప్పానని అన్నారు. 'నా చేతుల్లో ఏమీ లేదు. రాష్ట్ర విభజన చేయాలని ప్రణబ్ ముఖర్జీ చెప్పారు' అని వైఎస్ఆర్ తనతో అన్నారని చెప్పారు. దీంతో తాము ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడామని.. 'మేం తెలంగాణకు అనుకూలం' అనే తీర్మానాన్ని 'మేం తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్చి పెట్టామని వెల్లడించారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు

మొదటిపేజీ తరువాయి జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీశారు. ఈ క్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో వాగ్వాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే సంజయ్‌పై దురుసుగా ప్రవర్తించారని ఆయన పీఏ ఫిర్యాదు చేయడంతోపాటు సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో ఫిర్యాదు చేశారు. దీంతో కరీంనగర్‌లోని ఒకటో పట్టణ పోలీసులు వివిధ సెక్షన్ల కింద మూడు కేసులు నమోదుచేశారు. ఈ కేసుల నేపథ్యంలోనే పాడి కౌశిక్ రెడ్డిని ఇవాళ జూబ్లీహిల్స్‌లో అరెస్టు చేశారు.

ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యేను కౌశిక్‌రెడ్డి పలు ప్రశ్నలతో నిలదీశారు. 'నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడివి. నీకు ఇక్కడ మాట్లాడే అర్హత లేదు. ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవో చెప్పాలి? అని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకుంటూ దూషించుకున్నారు.

ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యేను కౌశిక్‌రెడ్డి పలు ప్రశ్నలతో నిలదీశారు. 'నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడివి. నీకు ఇక్కడ మాట్లాడే అర్హత లేదు. ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవో చెప్పాలి? అని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకుంటూ దూషించుకున్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి రూ.10 లక్షలలోపు బిల్లులు పెండింగ్ ఉన్న 26 వేల మంది కాంట్రాక్టర్లకు రూ.506 కోట్లు చెల్లించబోతున్నామన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు మొదటగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. 651 చిన్న కంపెనీలకు రూ.90 కోట్ల ఇన్సెంటివ్ చెల్లించనున్నామన్నారు. విద్యుత్‌శాఖకు పెండింగ్ బిల్లుల కోసం రూ.500 కోట్లు చెల్లించడంతో పాటు వైద్యసేవా కింద రూ.400 కోట్లు విడుదల చేస్తామన్నారు పయ్యావుల. మెడిసిన్స్ కోసం రూ.100 కోట్లు విడుదల చేయడంతో పాటు రైతులకు కౌలు బకాయిల కోసం రూ.241 కోట్లు రిలీజ్ చేస్తామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అనేక వర్గాలకు లబ్ధి చేకూరేలా ఉండేందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నామన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. పడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారన్నారు.

# కిషన్‌రెడ్డి ఇంట సంక్రాంతి సంబురాలు

మొదటిపేజీ తరువాయి వీక్షించారు. సంక్రాంతి వేడుకల్లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, గజేంద్ర సింగ్ షెకావత్, ధర్మేంద్ర ప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, బండి సంజయ్, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతి రాజు శ్రీనివాస వర్మతో పాటు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ తెలంగాణ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, గోడం నగేశ్, రఘునందన్‌రావు, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కె.లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, అరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. పీవీ సింధూ తన భర్తతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి వేడుకల్లో భాగంగా పవిత్రమైన భోగి రోజున ప్రధాని నరేంద్ర మోదీకి ఆతిథ్యం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ జరిగిన వేడుకలో మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారని వెల్లడించారు.

# పెట్టుబడంటే తెలంగాణే

మొదటిపేజీ తరువాయి పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉంది. దావోస్ పర్యటన సందర్భంగా.. ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్)లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్‌కు ఆయన వెళ్లనున్నారు. అంతకంటే ముందు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో.. గత ఏడాది దావోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి పురోగతిపై సోమవారం తన నివాసంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గత ఏడాది దావోస్ ఒప్పందాల మేరకు ప్రాజెక్టులు ఏయే దశల్లో ఉన్నాయి? ఎన్ని ప్రారంభమయ్యాయి? అనే వివరాలను సీఎం రేవంత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. "ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయి. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది దావోస్ డబ్ల్యూఈఎఫ్‌లో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఆయా ప్రాజెక్టుల పురోగతిపై వివరణ ఇచ్చారు. 14 ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వివరించారు.

# గిర్నిగడ్డ యూత్ ఆధ్వర్యంలో భోగి పండుగ



తొలిఅడుగు, జనగామ, జనవరి 13 : జనగామ జిల్లా, గిర్నిగడ్డ 8వ వార్డ్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం దగ్గర గిర్నిగడ్డ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు భోగి పండుగను పురస్కరించకుని భోగి మంట ఏర్పాటు చేయటం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ముగ్గుల పోటీ

తొలిఅడుగు, జనగామ, జనవరి 13 : స్థానిక వీవర్స్ కాలనీ జనగామ లో సంక్రాంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలో 11 వ వార్డు , 12 వ వార్డ్ లోని 81 మంది పిల్లలు పాల్గొని రంగు రంగు ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలో మొదటి బహుమతి వెండి రెండు మణిక్యాలు వంగ ఉష్రశ్రీ, రెండవ బహుమతి వెండి కుంకుమ భరణి న్యారం సాత్విక, మూడవ బహుమతి వెండి చైన్ కుడికాలు భవ్యశ్రీ గెలుచుకున్నారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్



నాయకులు పి సి సి మెంబెర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్, శ్రీరాం శ్రీనివాస్,కోడం శ్రీనివాస్,వంగ యుగేందర్, బత్తిని వెంకటేష్, బొంతపల్లి నాగరాజు,బిట్ల చిన్న,బత్తిని శివ, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్ , పళ్ళ శ్రీనివాస్,బొంతపల్లి వెంకటేశ్వర్లు, న్యాలపల్లి విజయప్రకాశ్, ఎనగందుల కృష్ణ, బింగి నర్సింహులు, బిర్రు సత్యనారాయణ, బిమానాధం హరీష్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

తొలిఅడుగు, పాల్వంచ, జనవరి 13 : తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి ని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల బోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరజాగ్రత్త

**- హత్నూర ఎస్సై కే సుబాష్**




తొలిఅడుగు, హత్నూర, జనవరి 13 : సంక్రాత్రి పండుకో పిల్లలకు సెలవులు రావడంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదేశిస్తారు ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హత్నూర ఎస్సై సుభాష్ సంక్రాత్రి పండుగ అదృష్ట చోరీలు నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామన్నారు రాత్రి వేళలో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు ఈ విషయంలో హత్నూర ఎస్సై పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు ఎస్సై సుభాష్ మాట్లాడుతూ ప్రజలు కూడా తమ కాలనీలో ఇల్లు, పరిసరాలలో, సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీలో కారులో పెట్టడం చేయరాదన్నారు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలి దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ సంబంధిత పోలీస్ స్టేషన్కు అధికారులకు తెలిపాలి ఇంత వారి వివరాలను రిజిస్టర్ నమోదు చేసుకుని ఊర్లో వెళ్లిన వారిని పిల్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని కొత్త వ్యక్తులు కదిలికపై100 డయల్ ం918712656752 ఎస్సై సమాచారం ఇవ్వాలని కోరారు.

# వలిగొండ పట్టణ, మండల ప్రజలకు యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- వలిగొండ ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు : కొండూరు భాస్కర్ గౌడ్**

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ జనవరి : 13 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ మెడికల్ హాల్ యజమాని కొండూరి భాస్కర్ గౌడ్ బోగి, మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ మండల ప్రజలు యువకులు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. మండల పట్టణ ప్రజలు యువకులు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల పట్టణ ప్రజలను యువకులను ఆయన కోరారు.




# ఎజేఆర్ ఫౌండేషన్ సహకారంతో టీ స్టాల్ ప్రారంభం



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ జనవరి : 13 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో టి స్టాల్ సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎడవెల్లి నగేష్ షుగర్ వ్యాధితో రెండు కాళ్లు పోగొట్టు కున్నందుకు గత నెల రోజుల క్రితం ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎడవెల్లి నగేష్ కు ఉపాధి కల్పించిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి టీ స్టాల్ ప్రారంభించుటకు ఆర్థిక సహాయం చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు వెల్వర్తి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ, జనవరి : 13 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం రోజు శ్రీ గోదాదేవి రంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అర్చకులు, వేద పండితులచే అంగరంగ వైభవంగా భక్తజన సమూహంతో కన్నుల పండుగగా నిర్వహించడమైనది. అనంతరం "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్" నల్లగొండ వారిచే కూచిపూడి, భరతనాట్యం మరియు "చిందు యక్షగాణ కళాబృందం వారిచే మాయ సుభద్ర" నాటకం నిర్వహించడం జరిగింది. దేవస్థానం చైర్మన్%ు%కార్యనిర్వహణాధికారిచే శ్రీ గోదారంగనాథ స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారు. జంగారెడ్డి పల్లి వాస్తవ్యులు బద్దం పుల్లారెడ్డి దంపతులచే భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అర్రూర్ వెంకటేష్, శ్రీ రేఖల ప్రభాకర్, మైల్ల అంజయ్య, బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, కొమిరె బాలేశ్వర్, మండల నాయకులు, గ్రామ పెద్దలు, అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడచీపురుపల్లి ప్రజ్ఞ స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



తొలి అడుగు పరవాడ జనవరి 13 : పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రజ్ఞ స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు సంక్రాంతి వేడుకలు సందర్భంగా తెలుగింటి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంస్కృతి కార్యక్రమాలు గంగిరెద్దుల డూ,డూ బసవన్న సన్నాయి మేళా తాళాలు రంగ వళ్ళిలు గొబ్బెమ్మలు చక్కెర పొంగలి పిండి వంటలతో రంగోలి, భోగీ మంటలు,విద్యార్థులచే గాలిపటాలు ఎగురవేయటం తీన్మార్ డీజేతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ అంత్యంత ఆనందోత్సాహంతో డాన్సు లు వేశారు ఈ సందర్భంగా ప్రజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగింటి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలుగువారి సంక్రాంతి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి భోగ భాగ్యాలతో ఈ సంక్రాంతి పండుగ సకల శుభాలను,ఆనందాన్ని అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, లక్ష్మీ,పద్మా, రాజ్యలక్ష్మీ, లలిత, పద్మజా, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మెట్టలో క్రికెట్ టోర్నమెంట్



తొలిఅడుగు, నంగునూరు, జనవరి 13 : నర్మెట్ట గ్రామంలో "నర్మెట్ట స్పోర్ట్స్ అసోసియేషన్" ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాజగోపాలపేట ఎస్ఐ అసీఫ్ మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి హాజరు కావడం జరిగింది వీరు మాట్లాడుతూ యువకులకు మానసిక శారీరక పరిణితి చెందాలంటే క్రీడలు చాలా అవసరమని ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని తెలిపారు ఈ రోజు ఆడిన మూడు లీగ్ మ్యాచ్ నిర్వహించగా

- మొదటి మ్యాచ్ లో వెంకటాపూర్
- రెండవ మ్యాచ్ లో అంక్షాపూర్
- మూడవ మ్యాచ్ లో నర్మెట్ట టీం లు విజయం సాధించారు

నర్మెట్ట టీం తరుపున ఆడిన ముస్కీర్ వర్షిత్ కుమార్ గౌడ్ 106 పరుగులు చేయగా ధమ్మక్కపల్లి అద్వైత్ గౌడ్ 46 పరుగులతో నర్మెట్ట గెలుపులో కీలక బాధ్యతలు వహించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ నార్లపురం శ్రీనివాస్ మొత్తకని కనకయ్య పుప్పాల నారాయణ నార్లపురం రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు నర్మెట్ట స్పోర్ట్స్అసోసియేషన్ సభ్యులు గండమల యాదగిరి మోతకని శేఖర్ రాయిలి కుమార్ గంధమల స్వామి కత్తి బాల కృష్ణ ఎండీ జావేద్ అప్పాల కృష్ణ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ భోగిమంటల్లో బిల్లుల దహనం



తొలి అడుగు పరవాడ జనవరి 13 : పరవాడ మండలంలో పాత గొర్లవాని పాలెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ బిల్లులు భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు అనకాపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రతిపక్షంగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టి ఆ పోరాటంలో తెలుగుదేశం అధికారంలోకొస్తే భవిష్యత్తులో పెంచబోము అని వాగ్దానం చేశారు. కానీ ఆ వాగ్దానాన్ని తుంగలోకి తొక్కి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎప్పుడో వాడిన కరెంటుకు ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలు అని పేరు చెప్పి ఇప్పుడు ప్రజల మీద 18000 కోట్ల రూపాయలు విద్యుత్ భారం వేయటం చాలా దుర్మార్గమైన చర్యని నాగేశ్వరరావు అన్నారు. ప్రజల మీద వేసిన విద్యుత్ బారాలను వెంటనే తగ్గించాలని మీకు వచ్చిన విద్యుత్ బిల్లులను సోమవారం ఉదయం భోగిమంటలలో వేసి తగలబెట్టి పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నినాదం ఇస్తూ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతను తెలియజేయాలని ప్రజలకి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 15 వేల కోట్ల రూపాయలు 2022 సంవత్సరానికి సర్దుబాటు చార్జీలు ప్రజలపై భారమాపడం మరోవైపు అదానికి లొంగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతిమీటర్ కి 15 వేల రూపాయలు చార్జీల్లో వసూలు చేయడం రాత్రి ఒక రేటు పగల ఒక రేటు ప్రజలపై విద్యుత్ చార్జీలు జనవరి ఒకటి నుండి 15 వేల కోట్ల తదితరులు పాల్గొన్నారురూపాయలు విద్యుత్ చార్జీలు పెంచడానికి ప్రభుత్వం బరితెగించిందని మండిపడ్డారు. ఈ విద్యుత్ బిల్లులు దగ్ధం కార్యక్రమంలో ఏ నాని, ఏ బాబురావు, ఎస్. అబ్బులు, తంగేటి అప్పారావు, డెక్క, దేముడు, కంఠం శెట్టి బేబీ, తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ కోడిపందేలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి (తొలి అడుగు) జనవరి13 : సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే సంప్రదాయ కోడి పందేలను సోమవారం భోగి పండుగ సందర్భంగా కామయ్యాపాలెం లో ఏర్పాటు చేసిన పందెం బరులను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే బాలరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల పండుగ సంక్రాంతి అని ఈ పండుగ ప్రతి ఇంట బోగ భాగ్యాలతో సిరి సంపదలతో అనందలతో ప్రతి ఇల్లు కళకళలాడాలని అన్నారు పండుగ లో భాగంగా నిర్వహించే సంప్రదాయ కోడి పందేలు మన సంస్కృతి లో ఒక బాగామని పండుగ మూడు రోజులు జరిగే పందేలను చాలా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు అలాగే ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పందేల నిర్వాహకులదే అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ చల్లాను ఘనంగా సన్మానించిన వివిధ యూనియన్ సభ్యులు



తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. 13/2025 ఆలమూరు:సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఆలమూరులోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించిన ఎలక్ట్రికల్,తాపీ మేస్త్రీ,భవన నిర్మాణ కార్మిక సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు.డాక్టర్ చల్లాను సన్మానించిన వారిలో గట్టి సత్తిబాబు,కొండేపూడి దుర్గా ప్రసాద్,సుంకర సతీష్,నరేష్,సుంకర పండు,నేతల అశోక్,జిన్నా శివ,పెనుగొండ బాబి,శేఖర్,అద్దరి శ్రీను,అద్దరి రాంబాబు,పెద్దిరెడ్డి వెంకన్న,కొండేపూడి సత్తిబాబు,దాసరి రాంబాబు,మార్గని వీరబాబు,ఎరుకొండ గణేష్ మరియు చల్లా ఫాలోవర్స్ ఉన్నారు.

## మండపేట విద్య జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు.



తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా .13/2025 స్వామీ వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండపేట విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విజ్ఞాన్ సృజనోత్సవ్ 2025 పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విజ్ఞాన్ సంస్థ కరస్పాండెంట్ యినప కోళ్ల గణేష్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మండపేట మున్సిపల్ కమిషనర్ తూబాటి వెంకట రంగారావు, ప్రముఖ వైనిక విద్వాంసులు శ్రీ ద్విభాష్యం నగేష్ బాబు లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కిరాక్ పుట్టించే డాన్స్ లతో అదరగొట్టారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల కష్టాలు, సమాజంలో ఆడవారిపట్ల జరుగుతున్న అత్యాచారాలు, వాటిని రూపుమాపే విధానం పై విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపాలు అందరినీ ఆలోచింపజేసాయి. కార్యక్రమ ముగింపు సభకు మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు వరప్రకాష్, టీడీపీ యువనేత వల్లూరి సాయికుమార్ బాబు, ఐఎస్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు యినుపకోళ్ల సత్యనారాయణ ( ఐ.ఎస్.ఎన్), ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత, వీబీసీ న్యూస్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మల్లిపూడి గణేష్, ప్రభుత్వ అధ్యాపకులు ఎస్.శ్రీనివాసరావు, యాపిల్ ప్లే స్కూల్ వ్యవస్థాపకులు గన్ని రంగారావు, ఆలమూరు శ్రీ విద్యా హై స్కూల్ ప్రిన్సిపాల్ బొబ్బా ఆదినారాయణ, ద్వారపూడి సిద్ధార్థ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు విశిష్ట, గౌరవ అతిథులుగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, కాంస్య పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ బాబీ, అధ్యాపకులు పాలచర్ల శ్రీనివాస్ చౌదరి, చార్లెస్, తరుణ్, మాధవరావు, వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ లేకుండానే యూపీఐ చెల్లింపులు..

తొలి అడుగు భారతదేశంలో 2016లో నోట్ల రద్దు తర్వాత యూపీఐ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. భౌతిక నగదు లేకుండా చెల్లింపులను సులభతరం చేసేలా ఎన్పీసీఐ యూపీఐ చెల్లింపులను లాంచ్ చేసింది. చిల్లర సమస్యకు యూపీఐ చెల్లింపులు చెక్ పెట్టాయి. అయితే యూపీఐ చెల్లింపులు చేయాలంటే కచ్చింగా ఇంటర్నెట్ కావాలి అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇంటర్నెట్ అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులను ఎలా చేయాలో? ప్రస్తుతం డిజిటల్ యుగంలో యూపీఐ మన రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారింది. రెస్టారెంట్‌లో షాపింగ్ చేయడానికి లేదా భోజనానికి చెల్లించాలన్నా మనలో చాలా మంది ఆన్‌లైన్ చెల్లింపులపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే ఈ లావాదేవీలు ఇంటర్నెట్ కనెక్టివిటీపై ఆధారపడి ఉంటాయి. అయితే ఒక్కోసారి ఇంటర్నెట్ సరిగ్గా పని చేయకపోతే మన యూపీఐ చెల్లింపులకు అంతరాయం కలిగిస్తుంది. అయితే ఇంటర్నెట్ లేకుండాన యూపీఐ చెల్లింపులను చేయవచ్చని చాలా మందికి తెలియదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ఇంటర్నెట్ సదుపాయం లేకుండా యూపీఐ చెల్లింపులను అనుమతించే కొత్త సేవను ప్రవేశపెట్టింది. యాక్టివ్ ఇంటర్నెట్ లేకపోయినా యూపీఐ సేవలను అధికారిక యూఎస్ఎస్‌డీ సర్వీస్‌ను ఉపయోగించి యూపీఐ సేవలను పొందవచ్చు.

మంగళవారం
14 - 01 - 2025
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

అనాథల జీవితాల్లో 'కాంతిరేఖ'

ప్రతి యుద్ధానికి అనాథలు ఉంటారు. ప్రతి సంఘర్షణ దాని మచ్చలను అమాయకులపై వదిలేస్తుంది. ఈ మాట ప్రపంచంలో గతంలో జరిగినా, వర్తమానంలో జరుగుతున్నా, భవిష్యత్‌లో జరగబోయే యుద్ధాలు మిగిల్చే కన్నీటి గాథల గురించే. యుద్ధాలు మిగిల్చే విషాదంలో అత్యంత భయానకమైన జీవితాలు అనాథలదే. అహంకారపూరితమైన ఆధిపత్య కోసం, సంఘర్షణల కారణంగా జరుగుతున్న యుద్ధ భూమిలోని పోరు కోట్లమంది అనాథలను మిగిల్చిపోతుంది. ఈ కన్నీటి ఆవేదనకు ముగింపు ఎక్కడో తెలియక బిక్కుబిక్కుమంటున్న అనాథ పిల్లలు కారుస్తున్న కోట్ల క్యూసెక్కుల కన్నీరుకు కారకులెవ్వరో%ా%అన్ని దేశాలకు తెలిసినా వారికి అడ్డుకట్ట వేసి శాంతి మార్గం వైపు నడిపించేందుకు ఆయా దేశాలు ఇప్పటికీ సమాయత్తం కాకపోవడం ప్రపంచ మానవ సమాజంలో ఓ విషాద పరిణామం. గత రెండు మూడు సంవత్సరాల నుండి పలు దేశాలు, వర్గాల మధ్య జరుగుతున్న యుద్ధాలు సంఘర్షణలో లక్షలాది మంది పిల్లలు అనాథలుగా మారుతున్నారు. గాజా -ఇజ్రాయెల్, రష్యా- ఉక్రెయిన్, ఆర్మేనియా %-% అజర్ బైజాన్, అఫ్ఘానిస్తాన్, ఇథియోపియాలోని టిగ్రే ప్రాంతాల్లోని వర్గాల మధ్య యుద్ధాలు, ఘర్షణల కారణంగా యుద్ధ అనాథల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. యూనిసెఫ్ లెక్కల ప్రకారం యుద్ధాలు మిగిల్చిన విషాదం కారణంగా 140 మిలియన్లకు పైగా అనాథలుండగా, అత్యధికంగా ఆసియా ఖండంలోనే 61 మిలియన్ల మంది అనాథలు ఉన్నారు. 18 శతాబ్దం నుండి 20వ శతాబ్దం ప్రారంభంలో జరిగిన యుద్ధాల్లో బాధితుల సంఖ్య 2001 వరకు క్రమంగా పెరిగింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ సమయాల్లో అధికారిక అంచనాల ప్రకారం పోలాండ్‌లో 30 లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షల మంది పిల్లలు అనాథలు అయినట్లు లెక్కలు తేలాయి. ప్రపంచ యుద్ధాలలో 1990 నాటికి అనాథ బాధితుల సంఖ్య 146 మిలియన్లులుండగా, 1995 నాటికి 151 మిలియన్లు, 2000 నాటికి 155 మిలియన్లకు బాధితులు చేరుకోవడం విషాదకరమైన పరిణామం. సేవ్ ది చిల్డ్రన్ లెక్కల ప్రకారం ప్రపంచంలో ఆరు మంది పిల్లల్లో ఒక్కరు యుద్ధాలు, వర్గాల సంఘర్షణ జోన్‌లో నివసిస్తున్నారు. ప్రపంచంలో పది దేశాలు అఫ్ఘానిస్తాన్, కాంగో, సిరియా, యెమెన్, సోమాలియా, మాలి, నైజీరియా, కామెరూన్, సూడాన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశాల్లో నివసిస్తున్న పిల్లలు ఈ ఘర్షణల కారణంగా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నారని అంతర్జాతీయ బాలల హక్కుల సంస్థ గతంలో ప్రకటించింది. సూడాన్‌లో ప్రతి వంద మంది చిన్నారుల్లో 10 మంది అనాథాశ్రమాల్లో మగ్గిపోతున్నారు.

ఇటీవల రష్యా సుమారు 14 వేల ఉక్రెయిన్ కుటుంబాల పిల్లలను విడదీసి తమ యుద్ధ క్యాంపులకు తరలించుకుపోయినట్లు తెలుస్తుంది. ప్రపంచంలో ప్రతి దేశంలో ఏదో రూపంలో జరిగిన యుద్ధాలు, ఘర్షణల ఫలితంగా తల్లిదండ్రులును కోల్పోయిన పిల్లలు అనాథలుగా, జీవచ్ఛావాలుగా బతుకీడుస్తున్నారు. ప్రపంచంలోని యుద్ధ అనాథల సంక్షేమానికి ఎస్ఒఎస్ ఎన్ఫాంట్స్ ఎన్ డెట్రాసెస్' అనే ఫ్రెంచ్ సంస్థ నడుం బిగించింది. ప్రతి సంవత్సరం యుద్ధ అనాథల దినోత్సవాన్ని (వరల్డ్ డే ఆఫ్ వార్ ఆర్ఫాన్స్) నిర్వహిస్తుంది. యుద్ధాల సమయంలో అనాథలైన పిల్లల గురించి అవగాహన కల్పించడం, పిల్లల మానవ హక్కులను పరిరక్షించేలా కార్యక్రమాలు రూపొందించడంతో పాటు బలహీన వ్యక్తులకు మద్దతు, రక్షణ అవసరాన్ని చాటిచెప్పేలా చేయడం, వారి అవసరాలను తీర్చి ఉత్తములుగా ఎలా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ సంస్థ పనిచేస్తుంది. మిగిలిన పిల్లలలాగే యుద్ధంలో అనాథలైన పిల్లలు కూడా తమ హక్కుల కోసం, స్వేచ్ఛగా జీవించాల్సిన భరోసాని, తమ హృదయాల్లో పడిన గాయాలు తొలగేలా సమాజ జీవనంలో వారిని ఉన్నతంగా ఎదిగేలా చేయాల్సిన బాధ్యత ప్రపంచంలోని అన్ని దేశాలకు ఉంది. సమష్టిగా ప్రపంచ దేశాలు చేతులు కలిపి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. యుద్ధ అనాథలు అనారోగ్యం బారినపడటంతో పాటు లైంగిక దోపిడీకి, మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారు. భిక్షాటన ముఠాలు వారిని ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. కొన్ని దేశాలు ఈ బాలలను బాల సైనికులుగా మార్చి యుద్ధ భూమి లో బలి పశువులను చేస్తున్నారు. ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం అంటే జ్ఞాపకార్థం కోసమో, స్మరించుకొనే రోజే కాదు. ఇది అనాథల కోసం అండగా నిలిచే చర్యలకు, సహాయాలకు నడుం కట్టించే పిలుపు. యుద్ధంలో తమ తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లవాడి అక్రందనను, హృదయ గాయాలను మాన్పించే సమష్టి సమాజం కోసం పయనించాల్సిన సందర్భాన్ని ఎలుగెత్తి చాటే ఓ ఓదార్పు. సంఘర్షణకు గురైన అమాయక బాధితులకు ఓ వెలుగునిచ్చే ప్రయాణం కోసం అడుగులు వేయాల్సిన మానవీయ కోణం. కోట్ల మంది యుద్ధ అనాథ బాలల ఉజ్వల భవిష్యత్ కోసం అవగాహన పెంచడానికి ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం వారి జీవితాల్లో ప్రేమను పంచే ఓ కాంతిరేఖ. 'ప్రపంచంలో చాలా మంది చిన్నరొట్టె ముక్క కోసం చనిపోతున్నారు, కానీ చిన్నప్రేమ కోసం ఇంకా చాలా మంది చనిపోతున్నారు' అన్న మదర్ థెరిస్సా వాక్కులు ఒక్కసారి గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది.

# కడియం నర్సరీలలో సంక్రాంతి సందడి

**- తరలి వస్తున్న సందర్శకులు**




తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా.13/2025 ప్రతి వేడుకలకు విన్నూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపే తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రైతులు సంక్రాంతి సందర్భంగా వేలాది మొక్కలు, పువ్వులతో ముస్తాబులు చేసారు.ప్రముఖ నర్సరీ కడియపులంక పల్ల వెంకన్న నర్సరీలో సంక్రాంతి సందర్భంగా విరి వనాల కూర్పు నర్సరీ అధినేత పల్ల సత్తిబాబు,యువ రైతులు వెంకటేష్,వినయ్ ల ఆద్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారు.హ్యాపీ పొంగల్ అనే అక్షరాలు మధ్యలో గొబ్బెమ్మల ఆకృతులను సుందరంగా అలంకరించారు. ఈ ఆకృతి కి వివిధ రకాల ఆర్నమెంటల్, ఇండోర్ అవుట్ డోర్ మొక్కలు వాడామని సత్తిబాబు తెలిపారు. ప్రతి సందర్భంలోనూ విరి వనాలతో వివిధ రకాల కూర్పులను ఏర్పాటు చేసి ప్రకృతి ప్రేమికులకు,రైతులకు మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ ఆకృతిని తిలకించేందుకు సందర్శకులు కుటుంబ సమేతంగా నర్సరీలకు క్యూ కడుతున్నారు.

# సీఆర్సీ సంక్రాంతి వేమన జయంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.13/2025 రావులపాలెంలోని శ్రీ పోతంశెట్టి రామిరెడ్డి పార్కులో కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేమన జయంతి సంబరాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.రెడ్డి రెడ్డి సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయరెడ్డి,చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుత సీఆర్సీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్కులోని వేమన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తరువాత అందరికీ ఆహ్లాదాన్ని ఇచ్చే రంగుల రాట్నం,జెంజ్ వీల్,పిల్లలకు వినోదాన్ని పంచే కార్యక్రమాలను సత్యానందరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,కంఠంశెట్టి శ్రీనివాస్, జక్కంపూడి వెంకటస్వామి, కాస సాగర్, సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాకిస్థాన్ లో భారీ బంగారు నిల్వలు



తొలి అడుగు : ఓటమి ఖాయమనుకుంటున్న క్రికెట్ మ్యాచ్ లో ఆఖరి బాల్ సిక్స్ కొట్టి గెలిస్తే ఎలా ఉంటుందో, అదే మజాను మన పొరుగుదేశం పాకిస్థాన్ పొందుతోంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతలా పతనం అయ్యిందో ప్రపంచానికి తెలుసు. రాజకీయ అస్థిరత, టెర్రరిజం, అంతర్గత కలహాలతో పాకిస్థాన్ దుర్భర స్థితిలో ఉంది. ప్రపంచ దేశాలు అందించే ఆర్థిక సాయంతోనే మనుగడ సాగిస్తోంది. ఇలాంటి కష్టకాలంలో 32.6 మెట్రిక్ టన్నుల భారీ బంగారు నిల్వలను ఆ దేశంలో గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.600 మిలియన్లు ఉంటుందని అంచనా. దాన్ని సక్రమంగా వినియోగించుకుంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకునే అవకాశం ఉంది. పాకిస్థాన్ లోని పంజాబ్ రాష్ట్రంలో గల అటాక్ జిల్లాలో ప్రవహిస్తున్న సింధు నదిలో బంగారు నిల్వలను గుర్తించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ పాకిస్థాన్ (జీఎస్పీ) ఈ నిల్వలను కనుగొంది. 32.6 మెట్రిక్ టన్నుల విలువైన బంగారు నిక్షేపాల విలువ 600 బిలియన్ పాకిస్థాన్ రూపాయలు ఉంటుందని అంచనా. ఈ విషయాన్ని పంజాబ్ మైనింగ్ మంత్రి ఇబ్రహీం హాసన్ మురాద్ ధ్రువీకరించారు. మన పొరుగున మరో దేశం చైనా కూడా ఇటీవలే బంగారు నిల్వలను కనుగొంది. ఈశాన్య ప్రాంతంలోని పింగ్జియాంగ్ కౌంటీలో 1000 టన్నుల అధిక నాణ్యత కలిగిన ఖనిజాన్ని ఆ దేశ పరిశోధకులు గుర్తించారు. దాని విలువ సుమారు 600 బిలియన్ యువాన్లు (రూ.6,914,73 కోట్లు)గా నిర్ధారణ చేశారు. ఇప్పటి వరకూ బయటపడిన అతి పెద్ద బంగారం నిల్వలలో ఇదే అత్యధికమని చెప్పవచ్చు. చైనా దేశంలో దొరికిన బంగారు నిధితో ఆ దేశం పాలకులు సంతోషం వ్యక్తం చేశారు. వారి కన్నా పాకిస్థాన్ పాలకులు సంబరాలు చేసుకుంటున్నారు. తీవ్రమైన ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ కు ఈ నిధి చాలా అత్యవసరం. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆ దేశానికి ఊపిరి అందుతుంది. అయితే ఆ నిల్వలను సక్రమంగా వినియోగించుకోవడమే అత్యంత అవసరం. తీవ్ర ఇబ్బందులతో కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ మళ్లీ గాడిన పడడంతో పాటు దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.





# గుడ్డు పెంకులు పాడేస్తున్నారా..?

తొలిఅడుగు, ఆరోగ్యం : ఇటీవలి కాలంలో బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఐడియాస్‌తో ప్రజలు మరింత స్మార్ట్‌గా మారిపోతున్నారు. ఇంట్లో పనికి రాని ప్రతి వస్తువుతో ఏదో ఒక కొత్తది తయారు చేస్తూ ఔరా అనిపిస్తుంటారు. ఇక వంటింట్లో వాడి పడేసే వస్తువులు, కొన్ని రకాల ఆహార పదార్థాలను కూడా తిరిగి మొక్కల పెంపకం, గార్డెన్ ఐడియాస్ కోసం ఉపయోగిస్తున్నారు. అలాగే, వంటింటి వ్యర్థాల్లో ఒకటైన గుడ్డు పెంకులు కూడా అద్భుతంగా ఉపయోగపడతాయని తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే..గుడ్డు పెంకులను ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. మీరు ఉపయోగించిన గుడ్డు పెంకులను చెత్తబుట్టలో పడేయడానికి బదులుగా, మీరు పెంచే మొక్కలకు ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇందుకోసం గుడ్డు పెంకులను నీటితో శుభ్రంగా కడిగి, ఆరబెట్టి పొడి చేసుకోవాలి. ఈ పొడిని మొక్కల మట్టిలో కలిపి ఉపయోగిస్తే మొక్క ఏపుగా పెరుగుతుంది. వీటిలో కాల్షియం, ఇతర మినరల్స్ మొక్కల పెరుగుదలకు ఉపయోగపడుతుంది. అలాగే, పక్షులకు పెట్టే ఆహారంగా కూడా గుడ్డు పెంకును ఉపయోగించవచ్చు అంటున్నారు. పక్షులకు కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని అందించాలనుకుంటే గుడ్డు పెంకులను పగలగొట్టి వాటికి హాని కలిగించని చోట ఉంచొచ్చు.. ఇంటి ముందు పగలగొట్టడం ద్వారా ఇంటికి పక్షులను ఆకర్షిస్తుంది. అల్సర్, కీళ్ల నొప్పులతో బాధపడేవారికి గుడ్డు పెంకులు అద్భుతమైన ఉపశమనాన్ని అందిస్తాయి. గుడ్డు పెంకులతో చేసిన పొడిని పాత్రలు, సింక్ శుభ్రం చేయడానికి ఉపయోగించవచ్చు.



పెంకుల పొడిని, సబ్బు లేదా డిటర్జెంట్ లో కలిపి శుభ్రం చేస్తే మెరుగైన ఫలితం ఉంటుంది. గడ్డు పెంకులను పొడిగా చేసి ఆ పొడిని టూత్ పేస్ట్ లో కలిపి బ్రష్ చేసుకుంటే..పళ్లు తెల్లగా మారుతాయి. కాల్షియం దంతాలను దృఢంగా మారుస్తుంది. గాయాలు త్వరగా మానేందుకు కూడా గుడ్డు పెంకులు ఉపయోగపడతాయి. గుడ్డు పెంకు లోపలి పొరను గాయాలపై ఉంచితే త్వరగా మానడానికి ఉపయోగపడతాయి. పౌడర్, తేనె కలిపి చిక్కటి పేస్ట్ లాగా చేసుకోవాలి. గాయాలపై రాయడం వలన తేడా ఉంటుంది. గుడ్డు పెంకులను శుభ్రంగా కడిగి పొడి చేసి, తేనె లేదా అలోవెరాతో కలిపి చర్మంపై స్క్రబ్ చేసుకోవచ్చు. ఇది డెడ్ స్కిన్ సెల్స్ ని తొలగించి, చర్మాన్ని మృదువుగా చేస్తుంది. గుడ్డు పెంకులో రెండు స్పూన్ల తేనె కలుపుకుని చిక్కటి ప్యాక్‌లా తయారు చేసుకోవాలి.. తేమగా ఉన్న ముఖం మీద రాస్తే ప్రయోజనం ఉంటుంది.

# ఆలుగడ్డలను తినే ముందు ఆలోచించాల్సిందే..

తొలిఅడుగు, ఆరోగ్యం : ఆలుగడ్డలతో ఎన్నో రకాల స్నాక్స్ తయారు చేస్తూ ఉంటారు. వీటితో ఎన్నో రకాల నోరూరించే రెసిపీలు తయారు చేసుకోవచ్చు. కానీ వీటిని ఎక్కువగా తినడం వల్ల డయాబెటిస్ వస్తుంది. కాబట్టి ఈ మధ్య కాలంలో వీటి వాడకం తగ్గింది. చాలా మందికి ఇష్టమైన వాటిల్లో బంగాళ దుంపలు కూడా ఒకటి. చాలా మంది ఎక్కువగానే కొని ఇంట్లో పెట్టుకుంటూ ఉంటారు. వీటితో అనేక రకాలైన స్నాక్స్ తయారు చేసుకోవచ్చు. కూరగాయాల్లో ఎక్కువగా నిల్వ ఉండే వాటిల్లో ఆలుగడ్డలు కూడా ఒకటి. అయితే బంగాళ దుంపలు ఎలా ఉన్నా మంచిదే అని కొనేస్తారు. ఇంట్లో రోజుల తరబడి నిల్వ చేసినవి కూడా వండుతూ ఉంటారు. అయితే ఆలుగడ్డలు అనేవి ఆకు పచ్చగా మారినా, మొలకెత్తినా తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా మారిన ఆలు గడ్డలు విష పూరితంగా మారతాయని, వీటి వలన అనేక రకాల సమస్యలు వస్తాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఇలాంటి వాటిని పడేయాలి కానీ ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని సూచిస్తున్నారు. మొలకెత్తిన ఆలు గడ్డల్లో సోలనిన్, చాకోనైన్ అనే గ్లైకో ఆల్కలాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కేవలం ఆలుగడ్డల్లోనే కాదు వంకాయలు, టమాటాల్లో కూడా ఉంటాయి. ఇవి చాలా విష పూరితమైనవి. వీటిని తినడం వల్ల రక్త పోటు రావడం, పల్స్ వేగంగా కొట్టుకోవడం, గందరగోళంగా ఉండటం, తల నొప్పి, జ్వరం, విరేచనాలు, వాంతులు వంటి సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి మొలకెత్తిన బంగాళ దుంపల్ని మాత్రం అస్సలు తినకూడదు.




# ఆడవాళ్లు సబ్జా గింజలు తినొచ్చా?

తొలిఅడుగు, ఆరోగ్యం : సబ్జా గింజలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటి వినియోగం, లాభాలు దాదాపు మనందరికీ తెలిసిందే. అందుకే ఇటీవలి కాలంలో సబ్జా సీడ్స్ పలు రకాల జ్యూస్‌లు, స్మూతీస్‌లలో ఎక్కువగా వాడుతున్నారు. అయితే, వీటిని సమ్మర్‌లో తీసుకోవటం వల్ల వేడి నుండి ఉపశమనం కలిగిస్తుందని తెలుసు.. కానీ, ఈ సబ్జా గింజలను సరైన మోతాదులో అన్ని కాలల్లోనూ తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. శీతాకాలంలో ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే మరింత ప్రయోజనం అంటున్నారు. సబ్జా గింజల్లో ప్రోటీన్స్, కాల్షియం,మెగ్నీషియం, పాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. దీని వలన ఎముకలు ధృడంగా ఉంటాయి. మినరల్స్ కూడా పుష్కలంగా లభిస్తాయి. సబ్జా గింజల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వల్ల ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా అనిపిస్తుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. సబ్జా గింజలు తీసుకోవడం వలన కడుపు ఉబ్బరం తగ్గుతుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది. తలనొప్పి, మైగ్రేన్ లాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ఈ గింజల్ని నీళ్లలో కలుపుకొని అవి ఉబ్బిన తర్వాత తాగితే ఫలితం ఉంటుంది. తలనొప్పి తగ్గిపోతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఈ గింజలను ఒక గ్లాసు నీటిలో వేసుకుని తాగితే మంచి ఫలితముంటుంది. శీతాకాలంలో సబ్జాగింజలు ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. చలికాలంలో మనం తీసుకునే ఆహారం అంత త్వరగా జీర్ణం కాదు..ఎందుకంటే, చలికారణంగా శారీరక శ్రమ తక్కువగా ఉంటుంది. దీంతో తీసుకున్న ఆహారం జీర్ణం కాకుండా



ఉంటుంది. జీర్ణ సమస్యలు రావు. ఇందులో ఉండే ఫైబర్ తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణం కావడానికి తోడ్పడుతుంది. ప్రోటీన్, ఐరన్ , మెగ్నీషియం, కాల్షియం,విటమిన్ కె సబ్జాగింజల్లో అధికంగా ఉండటం వలన జుట్టు రాలే సమస్య, చుండ్రు వంటి జుట్టు సమస్యలు తగ్గుతాయి. సబ్జా గింజల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల చర్మం పొడిబారడం తగ్గతుంది. మహిళలకు తప్పకుండా కావాల్సిన ఫోలేట్‌తో పాటు అందాన్ని ఇనుమడింపచేసే విటమిన్ 'ఇ' కూడా ఇందులో లభిస్తుంది. బరువు తగ్గడం నుంచి జుట్టు పెరగడం వరకు శరీరానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది సబ్జా గింజలు. ఇందులో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఎ,కె, సి తో పాటు మినరల్స్, కాల్షియం,మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. సబ్జా గింజలు తీసుకోవడం వలన జీర్ణ శక్తి మెరుగవుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. రోజూ ఉదయాన్నే సబ్జా గింజలు నానబెట్టిన నీటిని తాగడం అలవాటు చేసుకుంటే జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.. నల్లని జుట్టును పొందవచ్చు.


# మహిళల్లో ఈ లోపాలు కనిపిస్తే క్యాల్షియం లోపం ఉన్నట్లే..



తొలిఅడుగు, ఆరోగ్యం : మహిళల్లో హార్మోన్లు అనేవి ఇన్ బ్యాలెన్స్ అవుతూ ఉంటాయి. ఈ కారణంగా అనేక సమస్యలు తలెత్తుతాయి. శరీరం సరిగా పని చేయాలంటే చాలా రకాల పోషకాలు అవసరం. ఒకోసారి కొన్ని పోషకాల లోపం కారణంగా అనేక సమస్యలు వస్తాయి. ఆడవారికి ఇంట్లో ఏం పని ఉంటుందిలే అనుకుంటారు. కానీ ఇంట్లో ఉండే పని అంతా ఇంతా కాదు. ఆడవారు పని చేయాలంటే తగినంత బలం ముఖ్యం. మగవారి కంటే ఆడవారే ఎక్కువగా పని చేయాల్సి ఉంటుంది. ఆడవారు పని చేయాలంటే అన్ని భాగాలూ సక్రమంగా పని చేయాలి. కొంతమంది ఆడవారు ఆహారాన్ని సరిగా తీసుకోరు. దీని వల్ల అనేక హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. మహిళల్లో ఎక్కువగా క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. ఇది వారి ఆరోగ్యాన్ని మొత్తం ప్రభావితం చేస్తుంది. లేడీస్‌లో క్యాల్షియం లోపం ఏర్పడితే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. శరీరంలో క్యాల్షియం లోపం ఉంటే ఎక్కువగా అలసిపోతారు. నిద్ర కూడా సరిగా ఉండదు. ఎక్కువగా శ్రమ లేకుండా శరీరం అలసిపోతుంది. కాళ్లు, చేతుల్లో ఎక్కువగా తిమ్మిర్లు ఏర్పడతాయి. మొద్దు బారిపోయినట్టు కూడా అనిపిస్తుంది. శరీరంలో నరాల సమస్యలు కూడా రావచ్చు. కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు వంటి లక్షణాలు ఏర్పడతాయి. దంతాలు కూడా బలహీన పడతాయి. ఎముకల నొప్పులు, కండరాల నొప్పులు వస్తాయి. పీరియడ్స్ సమయంలో కూడా సాధారణంగా ఉండే నొప్పుల కంటే మరింతగా నొప్పులు వస్తాయి. ఒక్కోసారి భరించలేనంత నొప్పులు వస్తాయి. ఈ లక్షణం కూడా క్యాల్షియం లోపమని చెప్పొచ్చు.

# నోటి పూత ఇబ్బంది పడుతున్నారా!


తొలిఅడుగు, ఆరోగ్యం : శీతా కాలంలో ఎంతో మందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో నోటి సమస్యలు కూడా ఒకటి. నోట్లో చెడు బ్యాక్టీరియా పెరిగిపోతే.. నోటి పూత, పుండ్లు, చిగుళ్ల వాపు, నాలుక పగలడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీంతో తినేందుకు కూడా ఇబ్బందిగా ఉంటుంది. కానీ ఈ చిట్కాలతో ఆ సమస్యలకు బైబై చెప్పొచ్చు. వింటర్ సీజన్‌లో అందరికీ వచ్చే సమస్యల్లో నోటి పూట, వాపు, చిగుళ్ల నొప్పి కూడా ఒకటి. నోటికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. పెదవుల లోపల, బయట చిన్న పుండ్లు అనేవి ఏర్పడుతూ ఉంటాయి. చిగుళ్లు వాపు కూడా వస్తాయి. దీంతో తినేందుకు, తాగేందుకు ఇబ్బందిగా ఉంటుంది. నోటి సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ ఎంతో చక్కగా పని చేస్తుంది. అర గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి.. నోట్లో వేసుకుని పుక్కిలించి.. ఊసేయాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తే నోటి పూత, చిగుళ్ల వాపు కంట్రోల్ అవుతాయి. నోటిని సమస్యలను తగ్గించడంతో లవంగాలు కూడా ఎంతో చక్కగా పని చేస్తాయి. చెడు బ్యాక్టీరియాను నశింప చేస్తుంది. ఒక లవంగం నోట్లో పెట్టుకుని చప్పరిస్తూ రసాన్ని పీల్చుతూ ఉండాలి. దీని వల్ల నోట్లో పుండ్లు, పూత, వాపులు తగ్గుతాయి. నోటి సమస్యలను తగ్గించడంలో పసుపు ఎంతో చక్కగా పని చేస్తుంది. నీటిలో కొద్దిగా జీలకర్ర, పసుపు వేసి మరిగించాలి. గోరు వెచ్చగా ఉన్నప్పుడు నోట్లో వేసి పుక్కలిస్తే ఇన్ఫెక్షన్స్ ఏమన్నా ఉంటే తగ్గి.. సమస్యలు కంట్రోల్



అవుతాయి. తేనె కూడా నోటి ప్రాబ్లమ్స్‌ని కంట్రోల్ చేయడంలో ఎఫెక్టీవ్‌గా పని చేస్తుంది. తేనెలో కూడా యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి నోటి పూత, వాపు వంటి సమస్యలకు ఆయింట్మెంట్‌లా వర్క్ చేస్తుంది. సమస్య ఉన్నచోట తేనె రాస్తూ ఉండాలి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# స్టైలిష్ లుక్‌లో శ్రీలీల



**తొలిఅడుగు, సినిమా :** శ్రీలీల తెలుగు సినిమా పరిశ్రమలో కొన్ని రోజుల క్రితం సెన్సేషనల్ హిట్ అయిన "ధమాకా" సినిమాతో ఒక్కసారిగా స్టార్ క్రేజ్ సంపాదించింది. ఈ సినిమా ద్వారా ఆమె ఎంతో అభిమానాలను పొందగలిగింది. కానీ, అటు వెంటనే అనుకోకుండా వరుసగా వచ్చిన ఫ్లాపులతో ఆమె కెరీర్ ఒక దశలో పడిపోయింది. అయితే, ఈ ఫ్లాపుల తర్వాత కూడా శ్రీలీల తన కెరీర్‌ను మరలా పుంజుకునే ప్రయత్నం చేస్తుంది.ప్రస్తుతం, ఆమె నితిన్‌తో "రాబిన్ హుడ్", రవితేజతో "మాస్ జాతర" వంటి సినిమాలతో తిరిగి లైమ్ లైట్‌లోకి రావాలని నిర్ణయించుకుంది. ఈ రెండు సినిమాలూ ఆమె కెరీర్‌లో కొత్త అవకాసాలను తెచ్చే అవకాశం కల్పించాయి. ఈ మధ్య కాలంలో ఆమెకు వచ్చిన కొత్త ఆఫర్లలో మంచి కథలు, పాస్ మార్క్‌తో కూడిన పాత్రలు ఉన్నాయి. అయితే, సినిమాల్లోనే కాదు, ఆమె తన ఫోటోషూట్స్ ద్వారా కూడా సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. శ్రీలీలకు చెందిన అత్యుత్తమ ఫోటోషూట్‌లలో ఒకటి ఆమె పింక్ శారీతో చేసిన ఫోటోషూట్. ఈ లుక్ ఆమెను మరింత స్టైలిష్‌గా, ఆకర్షణీయంగా చూపించింది. స్లీవ్‌లెస్ జాకెట్, లూజ్ హెయిర్‌తో, ఆమె చాలా సౌందర్యవంతంగా కనిపిస్తోంది. ఆ ఫోటోలు కుర్రాళ్లను క్లీన్ బౌల్డ్ చేసేలా ఉన్నాయి. ఆమెకు కావాల్సిన ఫోటోషూట్‌లు, స్టైల్ మరింత అనుకూలంగా ఉంటాయి, తద్వారా ఆమె తన కెరీర్‌ను ముందుకు నడిపించుకోవచ్చు.

# ఇక నో హైరానా



తొలిఅడుగు, సినిమా : ఈ సంక్రాంతికి షెడ్యూల్ అయిన మూడు చిత్రాల్లో బిగ్గెస్ట్ మూవీ.. 400 కోట్లకు పైగా బడ్జెట్లో తెరకెక్కిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య రిలీజైంది. ఐతే ఆ అంచనాలను గేమ్ చేంజర్ పూర్తి స్థాయిలో అందుకోలేకపోయింది. కానీ వసూళ్లయితే బాగానే ఉన్నాయి. తొలి రోజు ఈ సినిమా చూసిన వాళ్లకు పెద్ద అసంతృప్తి ఏంటంటే.. మూవీలో హైలైట్‌గా నిలుస్తుందని భావించిన నానా హైరానా పాట లేకపోవడం. ఆ ఒక్క పాట మీద పది కోట్లకు పైగా ఖర్చు పెట్టింది చిత్ర బృందం. కాస్ట్లీ లొకేషన్లలో, అనేక సాంకేతిక ఆకర్షణలు జోడించి ఈ పాట తీశారు. దీని ప్రోమో చూసి బిగ్ స్క్రీన్ మీద పాట చూడాలని ఆతృతగా ఎదురు చూశారు ప్రేక్షకులు. కానీ ఆ పాట ఏవో సాంకేతిక కారణాల వల్ల సినిమాలో కనిపించలేదు. ఐతే ఇక ఈ పాట సినిమాలో ఉండదేమో అనుకుని నిరాశ పడ్డారు కానీ.. టీం అలెర్ట్ అయి థియేటర్లలోకి ఈ పాటను తీసుకొచ్చేసింది. శనివారం రాత్రి నుంచే కొన్ని థియేటర్లలో నానా హైరానా పాట థియేటర్లలో ప్రదర్శితం అయ్యింది. ఆదివారం పూర్తి స్థాయిలో అన్ని చోట్లా ఈ పాటను యాడ్ చేశారు. విజువల్‌గా ఈ పాట అద్భుతంగా ఉందని.. లొకేషన్లు.. అలాగే కియారా అందాలు హైలైట్ అని అంటున్నారు. సినిమాలో కియారా గ్లామర్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆమె కోసం సినిమా చూడొచ్చని తన ఫ్యాన్స్ అంటున్నారు. ఇప్పుడు నానా హైరానా పాట కూడా సినిమాలో కలవడంతో అదొక ఆకర్షణగా మారుతుందనడంలో సందేహం లేదు. తెలుగులో ఇప్పటికే వినయ విధేయ రామ సినిమా చేసినప్పటికీ దాన్ని మించి ఇందులో కియారా హైలైట్ అయింది.

# నోరు జారిన దర్శకుడు



తొలిఅడుగు, సినిమా : సినిమాలకు హైప్ తేవడానికి స్టేజ్ మీద కొంచెం ఉత్సాహంగా మాట్లాడేస్తుంటారు టీం మెంబర్స్. ఐతే ఆ మాటలు సరదాగా.. చమత్కారంగా ఉంటే ఓకే కానీ.. హద్దులు దాటితేనే ప్రమాదం. సోషల్ మీడియా కాలంలో ప్రతి మాటా ఆచితూచి మాట్లాడాల్సిందే. చిన్న తేడా వచ్చినా పెద్ద కాంట్రవర్శీ అయిపోతుంది. సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా లాంటి సూపర్ హిట్లు అందించిన దర్శకుడు త్రినాథ రావు నక్కిన తాజాగా తన కొత్త చిత్రం మజాకా టీజర్ లాంచ్ కార్యక్రమంలో చేసిన ఒక కామెంట్ తీవ్ర వివాదాస్పదం అవుతోంది. మజాకా చిత్రంలో మన్మథుడు ఫేమ్ అన్షు ఒక కీలక పాత్ర చేసింది. టీజర్లో తన పాత్ర బాగానే హైలైట్ అయింది. ఆమె గురించి త్రినాథరావు మాట్లాడుతూ.. అన్షు ఇప్పుడు ఎలా ఉంది అని ఈవెంట్‌కు హాజరైన అభిమానులను అడుగుతూ.. అలానే ఉందా అన్నాడు. దానికి కొనసాగింపుగా ఆమె సన్నబడింది అని వ్యాఖ్యానించాడు. ఐతే ఈ సినిమాలో పాత్ర చేసేటపుడు ఇలా ఉంటే సరిపోదని బరువు పెరగాలని సూచించినట్లు చెబుతూ ఆయన అభ్యంతరకర వ్యాఖ్య చేశాడు. కొంచెం సన్నబడింది. నేనే కొంచెం తిని పెంచమ్మా తెలుగుకి సరిపోదు. కొంచెం ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా. పర్లేదు కొంచెం ఇంప్రూవ్ అయింది. నెక్స్ట్ టైంకి ఇంకా ఇంప్రూవ్ అవుతుంది అని త్రినాథరావు అన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు దారి తీశాయి. బరువు పెరగాలని అంటే ఓకే కానీ.. సైజులు పెరగాలి అనడం మాత్రం అభ్యంతరకరమే. ఫ్లోలో అన్నారో ఏమో కానీ.. ఈ వ్యాఖ్యలైతే త్రినాథరావుకు తీవ్ర విమర్శలు తెచ్చిపెడుతున్నాయి. ఇదే స్పీచ్‌లో అల్లు అర్జున్‌ను త్రినాథరావు అనుకరించడం కూడా చర్చనీయాంశం అయింది.



# కార్చిచ్చులో బాలీవుడ్ నటి

తొలిఅడుగు, సినిమా : అమెరికాలోని లాస్ ఏంజలెస్ ప్రాంతంలో కార్చిచ్చు తీవ్ర విధ్వంసం సృష్టిస్తోంది. పారిస్ హిల్టన్, బిల్లీ క్రిస్టల్, ఆడమ్ బ్రాడీ సహా పలువురు సెలబ్రిటీల ఇళ్లు కాలిపోయాయి. సినీ తారల బంగ్లాలతో కళకళలాడే ఈ నగరం లోపల, చుట్టూతా ఆరు చోట్ల చెలరేగిన అగ్నికీలలతో వెయ్యికి పైగా నిర్మాణాలు కాలిపోయాయి. ఈ క్రమంలో బాలీవుడ్ స్టార్ నటి ప్రీతి జింటా కూడా ఈ కార్చిచ్చులో చిక్కుకున్నారు. ఆమె ఈ అనుభవాలను తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా పంచుకున్నారు. ప్రీతి తన ట్వీట్‌లో.."చుట్టూ జరుగుతున్న విధ్వంసం చూసి భయాందోళనకు గురయ్యాను. చిన్న పిల్లలు, వృద్ధులతో చాలా మంది పొరుగువారు ఇళ్లను వదిలి వెళ్లిపోవడం నా మనసును తీవ్రంగా కలచివేసింది. మమ్మల్ని సురక్షితంగా ఉంచినందుకు దేవుడికి, అగ్నిమాపక సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. ఈ కార్చిచ్చు కారణంగా అనేక ఇళ్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం కార్చిచ్చును అదుపులోకి తీసుకురావడానికి శ్రమిస్తున్నప్పటికీ, తీవ్ర గాలులు దాన్ని మరింత విస్తరింపజేస్తున్నాయి అని పేర్కొంది. ప్రస్తుతం లాస్ ఏంజెలిస్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం మరింత విస్తరించే అవకాశం ఉండటంతో అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# 'మజాకా'.. టీజర్ విడుదల



తొలిఅడుగు, సినిమా : పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. ఆదివారం మజాకా హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. మజాకా ఫిబ్రవరి 21న గ్రాండ్‌గా విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. 'ఆడియన్స్ నా నుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్ఫై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటినుంచి త్రినాధ్‌తో పనిచేయాలని వుండేది. ఫైనల్‌గా 'మజాకా'తో కుదిరింది. త్రినాధ్, ప్రసన్న చాలా నిజాయతీగా పనిచేస్తారు. ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది' అని అన్నారు. డైరెక్టర్ త్రినాథ్ నక్కిన మాట్లాడుతూ.. "మజాకా నాకు చాలా ఇష్టమైన కథ. సినిమా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. సందీప్‌తో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమా తనతో చేయడం చాలా ఆనందంగా ఉంది'అని పేర్కొన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ.. 'మజాకా కథ వినప్పుడు నాన్‌స్టాప్‌గా రెండు గంటలు నవ్వుకుంటూనే వున్నా. ఈ సినిమాకి ఎవరు కావాలో కథే తీసుకొచ్చింది. మన్మధుడు తర్వాత అన్షు రీలాంచ్ అవుతున్నారు. చాలా మంచి పేరు వస్తుంది. రావు రమేష్ పాత్ర నవ్వించి నవ్వించి ఆడియన్స్ పేపర్లు చించేలా వుంటుంది. సందీప్ కథ వినగానే చేసేద్దామని అన్నారు' అని తెలిపారు.

# ఆ ఇద్దరి ఫిట్‌నెస్‌పై ఆందోళన





తొలిఅడుగు, ముంబై : వచ్చే నెల మొదలుకానున్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం ఇప్పటికే అన్ని దేశాలూ తమ ప్రాథమిక జట్లను ప్రకటించాయి. కానీ బీసీసీఐ మాత్రం గడువు తేదీ (జనవరి 12) ముగిసినా జట్టును ప్రకటించకపోగా తమకు మరికొంత సమయం కావాలని ఐసీసీని కోరింది. ఈనెల 18 లేదా 19న భారత జట్టును ప్రకటించే అవకాశముంది. అయితే ప్రధానంగా భారత ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఫిట్‌నెస్ గురించి స్పష్టమైన అవగాహన లేకపోవడంతోనే జట్టు ప్రకటన ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో చివరి టెస్టులో వెన్ను నొప్పితో గాయపడ్డ బుమ్రా.. చాంపియన్స్ ట్రోఫీ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తాడా? లేదా? అన్నది స్పష్టత లేదు. ఇక గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో గాయపడి శస్త్రచికిత్స చేయించుకున్న కుల్‌దీప్ ప్రస్తుతం ఎన్‌సీఏలో పునరావాసం పొందుతున్నాడు. త్వరలోనే వీళ్ల ఫిట్‌నెస్ రిపోర్ట్ రానుందని, అది వచ్చిన వెంటనే జట్టును ప్రకటిస్తారని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

# నేటి నుంచే ఇండియా ఓపెన్



తొలిఅడుగు, ఢిల్లీ: ఈ ఏడాది రెండో బీడబ్ల్యూఎఫ్ ఈవెంట్ అయిన ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌కు మంగళవారం తెరలేవనుంది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా నేటి నుంచి ప్రారంభం కాబోయే ఈ ఈవెంట్‌లో భారత్ భారీ బృందాన్ని బరిలోకి దింపింది. ఏకంగా 21 మంది షట్లర్లు ఇండియా ఓపెన్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం భారత బృందాన్ని నడిపించనున్నారు. ఇటీవలే వివాహం చేసుకున్న స్టార్ షట్లర్ సింధు.. పెండ్లి తర్వాత ఆడనున్న తొలి టోర్నీ ఇదే. సింగిల్స్ విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, రజావత్, మాళవిక, ఆకర్షి, అనుపమ బరిలో ఉన్నారు. మహిళల డబుల్స్‌లో త్రిసా-గాయత్రి ద్వయానికి తోడుగా మరో ఏడు జంటలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో నాలుగు జోడీలు ఈ టోర్నీ బరిలో నిలిచాయి.

# స్టార్ల టైటిల్ వేట షురూ



తొలిఅడుగు, మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా ఓపెన్ తొలి రౌండ్ పోటీలలో స్టార్ టెన్నిస్ ప్లేయర్లు శుభారంభం చేశారు. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన యానిక్ సిన్నర్ (ఇటలీ), 25వ టైటిల్ వేటలో ఉన్న నొవాక్ జకోవిచ్ (సెర్బియా), స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాజ్ రెండో రౌండ్‌కు చేరారు. మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనాలో జరిగిన పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో మొదటి సీడ్ సిన్నర్.. 7-6 (7/2), 7-6 (7/5), 6-1తో నికోలస్ (చిలీ)పై వరుస సెట్లలో గెలుపొందాడు. తొలి రెండు సెట్లలో టైబ్రేక్‌తో గట్టెక్కిన అతడు.. మూడో సెట్‌లో మాత్రం ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వకుండానే మ్యాచ్‌ను ముగించాడు.

మ్యాచ్‌లో అతడు 7 ఏస్‌లు, 24 విన్నర్లు కొట్టాడు. ఏడో సీడ్ జకోవిచ్.. 4-6, 6-3, 6-4, 6-2తో తెలుగు మూలాలున్న అమెరికా ఆటగాడు ఎన్. బసవరెడ్డిని ఓడించాడు. కొత్త కోచ్ ఆండీ ముర్రే మార్గదర్శకత్వంలో బరిలోకి దిగిన జకో.. తొలి సెట్‌ను కోల్పోయినప్పటికీ ఆ తర్వాత పుంజుకున్నాడు. మ్యాచ్‌లో 23 ఏస్‌లు సంధించిన జకో.. 51 విన్నర్లు బాదాడు. మరో మ్యాచ్‌లో అల్కరాజ్.. 6-1, 7-5, 6-1తో శెవ్‌చెన్‌కో (కజకిస్థాన్)ను మట్టికరిపించి తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాడు. గ్రీకు వీరుడు, 11వ సీడ్ స్టెఫనోస్ సిట్సిపస్‌కు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. అమెరికా కుర్రాడు మిచెల్‌సన్.. 7-5, 6-3, 2-6, 6-4తో సిట్సిపస్‌కు షాకిచ్చాడు.

మహిళల విభాగాల్లో..

మహిళల సింగిల్స్‌లో పోలండ్ బామ స్వియాటెక్ 6-3, 6-4తో క్యాథరీనా సినికొవ (చెక్)ను వరుస సెట్లలో చిత్తుచేసింది. స్వియాటెక్ బలమైన సర్వీసుల ముందు క్యాథరీనా నిలువలేకపోయింది. అమెరికా అమ్మాయి గాఫ్.. 6-3, 6-3తో తన దేశానికే చెందిన సోఫియా కెనిన్‌పై అలవోక విజయం సాధించింది. జెస్సిక పెగుల.. 6-3, 6-0తో మయ జాయింట్ (ఆస్ట్రేలియా)పై గెలుపొందింది. మాజీ యూఎస్ చాంపియన్ నవోమి ఒసాకా.. 6-3, 3-6, 6-3తో కరోలినా గ్రేసియా (ఫ్రాన్స్)ను చిత్తు చేయగా విక్టోరియా అజరెంక, జెలినా ఒట్సపెంకొ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగారు.

# ఖోఖో ప్రపంచకప్‌లో భారత్ బోణీ.. నేపాల్‌పై ఘన విజయం

తొలిఅడుగు, ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ ఆతిథ్యమిస్తున్న మొదటి ఖోఖో ప్రపంచకప్ పోటీలు సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియం వేదికగా ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్ కాగడాను వెలిగించి ఈ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్.. ఉత్కంఠభరితంగా జరిగిన పోరులో ఐదు పాయింట్ల తేడాతో నేపాల్‌ను ఓడించి బోణీ కొట్టింది. మ్యాచ్‌లో భారత్ 42 పాయింట్లు సాధించగా నేపాల్ 37 పాయింట్లకే పరిమితమైంది. ఆసాంతం ప్రేక్షకులను మునివేళ్లపై కూర్చోబెట్టిన పోరులో భారత్ మధ్యలో తడబడ్డా తర్వాత పుంజుకుని తొలి విజయాన్ని నమోదుచేసింది. నాలుగు టర్న్‌లు (ఒక్కో టర్న్ ఏడు నిమిషాలు) గా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట అటాకింగ్‌ను ఎంచుకున్న భారత్.. మొదటి టర్న్‌లో నేపాల్ నాలుగు బ్యాచ్(ఒక్కో బ్యాచ్‌లో ముగ్గురు)లను ఆలౌట్ చేసి 24 పాయింట్లు రాబట్టింది. అనంతరం నేపాల్.. అటాకింగ్‌లో 18 పాయింట్లే సాధించింది. రెండో టర్న్‌లో నేపాల్ కాస్త పుంజుకుని తమను తాము అద్భుతంగా డిఫెండ్ చేసుకుంది. దీంతో భారత్ 18 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. కీలకమైన నాలుగో టర్న్‌లో నేపాల్.. 21 పాయింట్లు సాధించాల్సి ఉండగా నేపాలీలు 17 పాయింట్లే దక్కించుకోవడంతో భారత్ విజయఢంకా మోగించింది. ఈ పోటీల ఆరంభానికి ముందు సాంస్కృతిక కార్యక్రమాలు అభిమానులను అలరించాయి. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ వేడుకలలో భారతీయత ఉట్టిపడేలా కళాకారులు ప్రదర్శనలిచ్చారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ, ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా.. అంతర్జాతీయ, భారత ఖోఖో సమాఖ్య అధ్యక్షుడు సుదాన్షు మిట్టల్‌తో పాటు పలువురు రాజకీయ, క్రీడా ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు.

